ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 31.10.2024 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత రాజకీయాల్లో ఉక్కు మనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఈ రోజు జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

2. ఒకే దేశం ఒకే ఎన్నికలు భారతదేశ వికాసానికి దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

3. ఆహార పదర్థాలలో ఉపయోగించే మయోనైజ్ ను తెలంగాణ ప్రభుత్వం నిషేధించింది.

4. దీపాల పండుగ దీపావళిని ఈరోజు ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు.

**లీడ్ పటేల్**

భారత రాజకీయాల్లో ఉక్కు మనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఈరోజు జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పటేల్ కు నివాళులు అర్పించి సమైక్యత ప్రతిజ్ఞలు చేశారు.

**డెస్క్**

**పి. ఎం- పటేల్**

ఒకే దేశం- ఒకే ఎన్నికలు దేశ వికాసానికి దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఏటా ఎన్నికల వల్ల దేశ ప్రగతి కుంటుపడుతోందని ఆయన ఈరోజు సర్దార్

వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలో ఐక్యతా విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పేర్కొన్నారు.

-----------BYTE------------

దేశ ప్రగతికి అడ్డుగోడలా ఉన్న ఆర్టికల్ 370ని తొలగించామని, ఉమ్మడి పౌరస్మృతి దిశగా అడుగులు వేస్తున్నామని ప్రధాని పేర్కొన్నారు. స్థానిక భాషల అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుందని చెప్పారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు బయటి , లోపలి శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. నక్సలిజం అడవుల్లో నశించి , పట్టణాల్లో పుట్టుకొస్తోందని, దాని ముసుగును తొలగించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

(NSD)

**పటేల్- జిల్లాలు**

రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహాలకు , చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పూలమాల వేసి నివాళులర్పించారు.

(PTC-RS)

**యాడ్ పటేల్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి డీసీపీ రవి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ సమగ్రత కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు.

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సర్దార్ పటేల్ కు నివాళులు అర్పించి సిబ్బంది చేత సమఖ్యత ప్రతిజ్ఞ చేయించారు.
నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సర్దార్ పటేల్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ జానకీ షర్మిల పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పిటిసి, వరంగల్, కామారెడ్డి, నిర్మల్

**ఇందిరా గాంధీ**

మాజీ ప్రధాని ఇందిర గాంధీ వర్థంతి సందర్భంగా ఈరోజు ఆమెకు ఘనంగా నివాళులు అర్పిస్తునారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్ల గాంధీ చౌక్ వద్ద ఇందిరా గాంధీ వర్థంతిని కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు.

డెస్క్, పీటీసీ

**నిషేధం**

ప్రజలు ఇష్టంగా తినే మయోనైజ్ పై నిషేధం విధించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బిర్యాణి, కబాబ్, పిజ్జా, బర్గర్, శాండ్విచ్ లలో దీనిని వాడుతారు. అయితే ఇది కల్తీ అవుతున్న కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఇది తినడం వల్ల హైదరాబాద్ లో ఒక మహిళ మరణించిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆహార తనిఖీ అధికారులు ఇటీవల జంట నగరాల్లో జరిపన తనిఖీల్లో తక్కువ నాణ్యత కలిగిన మయోనైజ్

ను గుర్తించారు. వాటిలో బ్యాక్టీరియా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించడంతో మయోనైజ్ ను నిషేధించాలని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. కల్తీ ఆహ పదార్థాలను నియంత్రించేందుకు రాష్ట్రంలో కొత్తగా మూడు ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లు 5 మొబైల్ ఫుడ్ సెఫ్టీ ల్యాబ్ లు ఏర్పాటు చేయాలని మంత్రి రాజనర్సింహ ఆదేశించారు.

పీటీసీ సంగారెడ్డి

**డీఏ**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్డ్ ఉద్యోగులకు కరువు భత్యాన్ని 3.64 శాతాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 జులై 1వ తేదీ నుండి ఈ పెంపు వర్తిస్తుంది. ఈ ఏడాది అక్టోబర్ నెల వరకు బకాయిలు మొత్తాన్ని డీపీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. నవంబర్ నుంచి యథావిధిగా జీతంతో పాటు చెల్లిస్తారు. ప్రస్తుతం 22.75 శాతం ఉన్న కరువు భత్యం ఈ పెంపుతో 26.39 శాతానికి చేరుతుంది. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను 2025 జనవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లిస్తారు. అలాగే జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్ టైం కంటింజెంట్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో డీఏ బకాయిలు చెల్లిస్తారు.

డెస్క్

**దీపావళి**

దీపాల పండుగ దీపావళిని ఈరోజు  ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ప్రజలు సంతోషంతో ఆశ్వయుజ అమావాస్య  నాడు దీపావళి పండగ జరుపుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా దీపావళి సందడి నెలకొంది. ఇళ్లు  , వాకిళ్ళను పూలతో అలంకరించారు. ఉదయం నుంచి ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రి బాణసంచా కాల్చేందుకు పిల్లలు , పెద్దలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. జంటనగరాల్లో బాణసంచా, మిఠాయి దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.

(DESK)

**శుభాకాంక్షలు**

**దీపావళి పండుగ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ ప్రజల జీవితాల్లో వెలుగులు , సంతోషం నింపుతుందని గవర్నర్ అన్నారు. కొత్త ఆలోచనలు , కొత్త ఆదర్శాలతో ప్రజలు ముందుకు సాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ దీపావళిని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.**

(PN)

**యాదాద్రి**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో రేపటి నుంచి గిరిప్రదక్షణ కార్యక్రమము ప్రారంభిస్తున్నారు. ఉదయం ఆరు గంటల ఐదు నిమిషాల నుంచి కొండక్రింద వైకుంఠ ద్వారం నుండి ప్రారంభించి తిరిగి వైకుంఠ ద్వారం వరకు గిరిప్రదక్షణ కార్యక్రమము నిర్వహించనున్నట్లు ఆలయ ఈ ఓ భాస్కరరావు వెల్లడించారు.

(PTC-YDB)

**పూచీకత్తు**

మిల్లింగ్ చేసేందుకు ఇచ్చే ధాన్యా నికి సంబంధించి రైస్ మిల్లర్లు బ్యాంక్ పూచీకత్తు ఇవ్వాల్సి ఉంటుందని,కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి వరి ధాన్యాన్ని తీసుకునే ప్రతి రైస్ మిల్లర్ తమ వ్యక్తిగత బ్యాంకు ప పూచీకత్తును

తప్పనిసరిగా సమర్పించాలని, కొనుగోలు కేంద్రాల నుంచి తమ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడ్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

(PTC-RS)

**అధ్యాపకులు**

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన అధ్యాపకుల నియామకం ప్రక్రియలో భాగంగాఅభ్యర్థుల తాత్కాలిక ప్రొవిజినల్ జాబితాను ఐటిడిఎ భద్రాచలం నోటీస్ బోర్డ్ లో పెట్టినట్లు ఐటీడీఏ పీవో రాహుల్ తెలిపారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే దరఖాస్తు చేసిన అభ్యర్థులు నవంబర్ 1, 2 తేదీల్లో ఖమ్మం రీజియన్ కార్యాలయం అధికారిని సంప్రదించాలని ఆయన కోరారు.

(PTC-BKG)

**టీ టీ డీ**

తిరుమల తిరుపతి దేవస్థానం 24 మంది సభ్యులతో పాలకమండలిని ఏర్పాటు చేసింది. ఏపీకి చెందిన ముగ్గురు , తెలంగాణ నుంచి ఐదుగురు, కర్ణాకటక నుంచి ముగ్గురు , తమిళనాడు నుంచి ఇద్దరు, గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఒక్కొక్కరికి బోర్డు అవకాశం కల్పించింది. బోర్డు ఛైర్మన్గా బి.ఆర్.నాయుడు నియమితులు అయ్యారు. తెలంగాణ నుంచి ఎన్. నర్సిరెడ్డి , బి. మహేందర్ రెడ్డి , భారత్ బయోటెక్ జేఎండీ వై. సుచిత్ర , ఎ.రంగశ్రీ, ఆనందసాయి బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు. భక్తులకు గంటలోగా దర్శనం పూర్తి కావాలనేది తన ఆలోచన అని, దర్శనం విషయంలో గతంలో మాదిరి టోకెన్లు ఇచ్చే ఆలోచన చేస్తామని బోర్డు ఛైర్మన్ బి.ఆర్.నాయుడుతెలిపారు.

(DESK)